విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 6, మే 2025 | 8 పేజీలు

గ్రీవెన్స్ డే కి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరంలో పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధి లోని ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం జరిగింది. పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ఆర్డీవో భవానిలు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులకు అందించి త్వరగా సమస్యలు పరిష్కరించాల న్నారు. ప్రస్తుతం జరిగిన కార్యక్రమానికి సైతం అర్జీదారులు నుంచి మంచి స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీఓ భవానీ, జెడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, పిఆర్ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పిడి రవికుమార్, డి పి ఓ సుధాకర్ రావు, డిఆర్డిఏ, ఐసిడిఎస్ పిడిలు శ్రీదేవి, వెంకటేశ్వరి, ఏపీ ఎస్పిడిసిఎల్ ఎస్ఈ ఇస్మాయిల్, ఏడి సర్వే జయ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నరేంద్ర కుమార్, డిఎల్‌డిఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్‌ల పర్యవేక్షకులు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు

619 మంది హాజరు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో సోమవారం నిర్వహిం చిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 619 (67.95%) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 619 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 67.95 శాతం హాజరయ్యారని, 292 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

బిగ్ బాస్ షో నీచపు సంస్కృతి

-వార్త మెయిన్‌లో

- ఈ విషయంపై కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నాం
- అందులో భాగంగా కోర్టుకు వెళ్లాం
- కోర్టు నుంచి బిగ్ బాస్ నిర్వాహకులకు నోటీసులు వెళ్లాయి..
- బిగ్ బాస్, అందాల పోటీలు మన భారత సంస్కృతి కాదు
- రెండూ పాశ్చాత్య సంస్కృతి విధానమే
- ఇలాంటి చర్యలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలి
- మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వం బాధ్యత

- రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్

విశాలాంధ్ర-కుప్పం: పుట్టుక నుండి మరణించే వరకు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణను రాష్ట్ర ప్రభుత్వం తన భాద్యతగా తీసుకున్నదని రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు చిత్తూరు జిల్లా ఒకరోజు పర్యటనలో భాగంగా ఆ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మర్మత్ తో కలసి కుప్పం నియోజకవర్గంలో ఏరియా ఆస్పత్రి, గుడిపల్లి మండలం కనమలపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం ప్రజలతో సమావేశమై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందుతున్న విస్తృత సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం నుండి ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో పుట్టుక నుండి మరణించే వరకు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణను రాష్ట్ర ప్రభుత్వం తన భాద్యతగా తీసుకున్నదన్నారు. ఏఎన్ఎం లు నర్స్ ల ద్వారా ఎన్సీడి సర్వే చేసి బి పి, షుగర్, రక్త హీనత వంటి పలు అంశాల పై పరీక్షలు నిర్వహించి ప్రజల ఆరోగ్యానికి సంబంధించి సమాచారం సేకరించామన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిస్థితి పై టాటా సంస్థ ద్వారా సర్వే చేసి సమాచారంను భద్రపరచడం జరిగిందని, ఈ సమాచారం భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను సకాలంలో అందించడానికి తోడ్పడతాయన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో దాదాపు 3 లక్షల జనాభా ఉందని, వీరి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం టాటా సంస్థ ద్వారా సర్వే చేసి సేకరించిన సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఈ ప్రక్రియ ద్వారా ప్రజల ఆరోగ్యస్థితిలను ఎప్పుడైనా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పి హెచ్ సి, ఏరియా ఆసుపత్రిలలో మెరుగైన అవసరం కోసం ఈ సమాచారం ఉపయోగపడుతుందని అన్నారు. 25 మంది సిబ్బందితో కాల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కాల్ సెంటర్ లను సంప్రదించి కూడా వైద్య సలహాలు పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ద్వారా వైద్య చికిత్సలు మెరుగుపడి ప్రజల ఆరోగ్యం విషయంలో ఘనమైన మార్పులు వస్తాయని అన్నారు. వేసవి కాలం లో భూగర్భ జల మట్టం అడుగంటిందని, త్వరలో కుప్పం నియోజకవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా నీరు అందించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీటి ద్వారా నరేగా, నీటి పారుదల శాఖ ద్వారా గుర్తించిన చెరువులను నీటి తో నింపు -2లో

కనీస వేతన బోర్డును ఏర్పాటు చేయాలి

- కనీస వేతనం 35 వేలుగా నిర్ణయించాలి
- తిరుపతి సబ్ కలెక్టర్, చిత్తూరు కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా
- ఏఐటీయుసి జాతీయ సమితి పిలుపుతో దేశవ్యాప్త ఆందోళనలలో భాగంగా మహాధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటియుసి జాతీయ సమితి పిలుపులో భాగంగా వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.35 వేలుగా నిర్ణయించాలని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతి పత్రాలు సమర్పించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ లు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం పెంచాలని వేతన బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని .. రాష్ట్రంలో కార్మికుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్న వేతనం 3వేలు అని. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు స్వీపర్లు వాచ్మెన్ లకు ఆరువేల రూపాయలు చెల్లిస్తున్నారని. మెడికల్ డిపార్ట్మెంట్లో ఆశాలకు 10 వేలు. పారిశుధ్య కార్మికులకు సెక్యూరిటీ గార్డ్ లకు 8వేలు నుండి 13వేలు వరకు చెల్లిస్తున్నారని. అంగన్వాడి కార్మికులకు 11 వేల రూపాయలు గ్రామపంచాయతీ కార్మికులకు 10 నుంచి 13 వేల రూపాయలు స్వచ్ఛభారత్ కార్మికులకు 6 వేలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిపార్ట్మెంట్లలో అతి తక్కువ వేతనంతో కార్మికుల వద్ద బ్రిటి చాకిరీ చేయిస్తున్నారని కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని భారత అత్యున్నత -2లో

కార్ల్ మార్క్స్ ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

-వార్త మెయిన్‌లో

వేతన బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) న్యాయస్థానం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు గా ఉండాలని పది సంవత్సరాల క్రితం ప్రకటించిన ఇప్పటివరకు అమలు చేయని పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వేయగంగా అమలుపరుస్తున్నారని 44 కార్మిక చట్టాలు రద్దు చేసిన నాలుగు లేబర్ కోడ్ గా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ప్రయత్నం చేస్తున్నారని పెట్టుబడిదారులకు లాభాలు వచ్చే విధంగా చట్టాలలో మార్పులు చేస్తున్నారని లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కాదు చౌకగా అమ్మి వేయడం జరుగుతుందని ప్రైవేటీరణ ను శరవేగంగా అమలుపరుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తుంది రాష్ట్రంలో కుర్చీల కోసం కొట్లాట అధికారం కోసం ఆరాటం తప్ప కార్మిక ప్రయోజనాలు కాపాడటంలో కూతమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి వచ్చే విధంగా మే 20వ తేదీ నా సార్వత్రిక సమ్మె కు అన్ని కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర ఫెడరేషన్లు పిలుపునిస్తున్నాయని ఇందులో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ధర్నా అనంతరం తిరుపతి సబ్ కలెక్టర్ గారికి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించడం వినతి పత్రం తీసుకున్న సబ్ కలెక్టర్ కాదు ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేవై రాజా అధ్యక్షుతో వహించగా నాయకులు ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్ శివ నాగేంద్ర జాన్ గోవిందస్వామి ఉదయ్ కుమార్ నగర నాయకులు మహేంద్ర వెంకటేష్ సురేష్ లాజరస్ సుశీల సెంథిల్ రవి హరిత పద్మ కవిత రూప దేవి సతీష్ పార్వతీ జ్యోతి బాబు రామచంద్రయ్య శ్రీనివాసులు అల్లాబకస్ ఆర్వి రమేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో.. దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ , ప్రైవేటు రంగ సంస్థల్లో పని చేస్తున్న లక్షల మంది కార్మికుల కనీస వేతనాలు 35 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ రంగంలో కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి కనీస వేతనం లేకపోవడంతో కార్మికుల కుటుంబాల చాలీచాలని జీతాలతో దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనాల కోసం ప్రభుత్వం బోర్డును ఏర్పాటు చేయాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తున్నప్పటికీ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గత ఎనిమిది రోజులుగా వైద్య రంగంలో పనిచేయు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సి హెచ్ ఓ సిబ్బంది వారి న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తుంటే కనీసం వారితో చర్చించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం ఏఐటియుసి ఖండిస్తున్నది వెంటనే వారి రాష్ట్ర సంఘ నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వకంగా చర్చించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం డిఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్ద రెడ్డి కవిత, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మణి, మహిళా సమైక్య నగర కార్యదర్శి బి.కుమారి, హెచ్.బాలాజీ రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయశంకర్, సురేష్, బుల్లెమ్మ, కస్తూరి, అమ్ములు, వినాయకమ్మ,, స్వామేలు,రవి, ప్రభుత్వ పాఠశాల ఆయమ్మ వర్కర్స్ యూనియన్ నాయకులు హసీనా, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు సంక్షేమ పథకాలు అందించాలంటే అది చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు బీసీ కార్పొరేషన్ మరియు వారి సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో గౌరవ సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ శ్రీమతి నెలవల విజయశ్రీ, మున్సిపల్ చైర్మన్ 786 రఫీ, భారీ ఎత్తున బిసి మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాలివాన భాదితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వర్షం ఈదురు గాలులతో పిడుగులు పడటంతో చిల్లకూరు మండలం అతలాకుతలం అయింది. పిడుగు పాటుకు బాతులకాపరి మునీంద్ర (30) ప్రాణాలు కోల్పోయారు. ఆవుదూడ మరణించింది. వరిదాన్యం నీటి పాలయ్యింది ఉదయం విద్యుత్ షార్ట్ సర్కట్ తో బల్లవోలు గ్రామంలో పిట్టల నాగభూషణం పూరిల్లు పూర్తిగా దగ్ధం ఆయిన విషయాలు తెలిసినవే. సిపిఐ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ చీపినేటి ప్రభాకర్ తాహాశీల్దారు శ్రీనివాసులును సోమవారం కలసి మరణించిన ఎస్టీ మునీంద్ర కుటుంబంతో పాటు భాదితులకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని తాహాశీల్దారు ను కోరారు. తాహాశీల్దారు మాట్లాడుతూ అన్ని సంఘటనలలో భాదితులను ఆదుకుంటామన్నారు.

గంజేషావలి ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని దండపల్లి రోడ్డు క్రాస్ వద్ద గల దర్గాలో గంజేషావలి ఉరుసు సందర్భంగా పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మైనారిటీ సోదరులతో కలసి చాదర్ ను నెత్తిన పెట్టుకుని ర్యాలీగా వచ్చి దర్గాలో బహూకరించి, ప్రత్యేక పూలు చాదర్లు పెట్టి హజరత్ లు పూజలు చేశారు. దర్గాకు విచ్చేసిన వెంకటే గౌడ కి దర్గా కమిటీ ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహింపచేసారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ప్రార్ధనలు చేశారు. మత సామరస్యం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో గంధము, ఉరుసు కార్యక్రమాలను నిర్వహిస్తున్న దర్గా కమిటీని అభినందించారు.

అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఉమాపతి నాయుడు

విశాలాంధ్ర-పలమనేరు: అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టరుకు ఏపీ రైతు సంఘం నాయకులతో కలిసి సోమవారం పలమనేరులో మున్సిపల్ ఆఫీసులో జరిగిన గ్రీవెన్స్ కు జిల్లా జాయింట్ కలెక్టరుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ... జిల్లాలో మామిడి తోటలపై గత నెలరోజులుగా అకాల భారీ వర్షాలు బలమైన ఈదురుగాలులకు బారీ ఉరుములతో కురిసిన వర్షాలకు ఉద్యాన పంటలు 40 శాతం పంట పూర్తిగా నేల పాలైంది జిల్లాలో సుమారు 1.12 లక్షల హెక్టార్లలో మామిడి ఫలసాయంపై.సుమారు 60 వేలమంది పైన మామిడి ఫలసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారు సంవత్సరం పొడవునా తోటలను దున్న కారకాలు ఎరువులు మందులు పిచికారీ అనేక రకాల పెట్టుబడులకు వేలకు వేలు అప్పులుచేసి పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు ఇప్పటి వరకు మామిడి పంటలకు నష్టపరిహారం ఏ ప్రభుత్వం ఇవ్వలేదు.పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే విపత్తుల కారణంగా పంటలపై ప్రతి యేటా మేం నెలలో కురిసే అకాల భారీ వర్షాలు బలమైన ఈదురుగాలులు వడగళ్ళతో కూడిన బారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని నేలపాలౌతున్నాయి రైతులు పండించిన పంటలన్నీ చేతినికందక పూర్తిగా నష్టపోతూనే ఉన్నారు గత ప్రభుత్వంలో కూడా మామిడి రైతులకు ప్రాదాన్యత ఇవ్వలేదు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అయినా మామిడి రైతులను ఆదుకుంటుందని అనుకుంటే ఏమి లేదని అంటున్నారు ఈ మధ్యన కురిసిన అకాల భారీ వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరిగి చెట్లలోని కాయలు నేలపాలైనాయి మామిడి తోటలే కాకుండా ఉద్యాన పంటలు అన్ని పూర్తిగా దెబ్బతింది ఈ విషయాన్ని హార్టికల్చర్ వారు మామిడి తొటలను పరిశీలించడాని వచ్చినపుడు నేల పాలైన మామిడి తోటలను పరిశీలించారు. వర్షాలకు పంట పూర్తిగా రాలిపోతే కూడా ఏమి ఇవ్వరు మామిడి కొమ్మలు పూర్తిగా విరిగిపోయి వేళ్ళతో పెకలించి వేళ్ళు తేలితే అలాంటి వాటికి మాత్రమె ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని తెలిపారు ప్రస్తుతం ఈసారి మామిడి రైతులకు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని ఒక ఎకరానికి 17.50 రూపాయలు చొప్పున చాలా మంది ఇన్సూరెన్స్ చేసుకున్నారు కానీ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంభవించే విపత్తుల కారణంగా నష్టమైన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి కానీ గత ప్రభుత్వంలో అమలు పరిచిన జీవోను మార్చక ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు కానీ ప్రస్తుత కొత్త జీవో ప్రవేశపెట్టిఉంటే రైతులకు ఎందుకు నష్టపరిహారం ఇవ్వరు అకాల వర్షాల కారణంగా నష్టమైన ఉద్యాన పంటలకు. ప్రభుత్వం స్పందించి నష్టమైన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టరుకు వివరించారు

పూతలపట్టులో పంజా విసిరిన దొంగలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టులో ఆదివారము రాత్రి దొంగలు పంజావిసీరారు తాళాలు వేసి ఉన్న ఇళ్లకే టార్గట్టు చేస్తూ యదేచ్ఛగా దోసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో బైక్ పై వచ్చిన దొంగలు స్థానికముగా నివాసం ఉండే చిన్న స్వామి నాయుడు, జయరామ నాయుడు, ఇళ్లల్లో చోరీకి పాల్పడినట్లు వారు పేర్కొన్నారు. 250 గ్రాముల బంగారం 500 గ్రాముల వెండి చోరీకి గురైన అన్నారు. సిఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ వెంటకేశ్వర్‌ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై రైతులకు డిజిటల్ తరగతులు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలంలోని పోలవరం రైతు భరోసా కేంద్రంలో సోమవారం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రైతులకు పంట సాగులో ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడి ఏ నాగపద్మణి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఉపయోగపడే యాపిల్ గురించి తెలియజేశారు. డిజిటల్ పేమెంట్స్ ద్వారా ఫోన్ పే గూగుల్ పే యూపీఐ ద్వారా డబ్బులు పంపడం అందుకోవడం తెలియజేశారు. చానల్స్ పాడిపంటలు తెలుగు బడి రైతు నేస్తం వంటి చానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని తెలిపారు. ఈ చిక్షణ తరగతులు తేనేపల్లి రైతు బజార్ కేంద్రంలో కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మధురవాణి రైతు భరోసా అగ్రికల్చర్ అధికారులు రాకేష్, అనురాధ, నీలమ, ప్రభావతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏమున్నది అది", 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.
మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. సం.	ఎకౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	LP0000000102673 లవకుమార్ దామరగుంట (రుణగ్రహీత) జావ్వాజి బి (సహ-రుణగ్రహీత), పురుషోత్తం కే (హామీదారు)	డిమాండ్ నోటీసు తేదీ: 20-11-2023 & మొత్తం 14-11-2023 నాటికి రూ.735652 + వడ్డీ, వ్యయం వగైరా & 08-01-2025	ఆంధ్రప్రదేశ్-517416. చిత్తూరు జిల్లా, బంగారుపాలెం, బంగారుపాలెం మండలం, ఇచ్చానేరివల్లె గ్రామ పంచాయతీ, రచేటివారిపల్లె గ్రామం, తుంబ, గ్రామ ఖాతాలు, డి.నం.1-57 దగ్గర, ఎస్.నం.76/1, 945 చదరపు అడుగులు లేదా 105 చదరపు గజాల కొలత.	రూ.1600000/- రూ.160000/-	05-06-2025, సమయం: ఉ.11.00 గం. నుండి సా.4:00, 04-06-2025 సా.5:00 గం. వరకు. 13-06-2025

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది. ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్-2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006. గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/ 9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net.
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి - సత్యనారాయణ గుంపుల/నీలపల్లి రాజు రెడ్డి సంప్రదించండి. 9949600034/9000923339

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 06.05.2025 అధీకృత అధికారి
ప్రదేశము : చిత్తూరు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ట్రైనీ కలెక్టర్. సందీప్ రఘు వాన్షి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎం.టి.కృష్ణ బాబు ఈ నెల 6వ తేది మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం తిరుపతి కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నందు జిల్లాలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో శాఖపరమైన అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి సుశీల, డ్వామా పిడి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి, డిసిహెచ్ఎస్, ఎస్సీ ఏపీ ఎస్సీడీసీఎల్, ఎక్సైజ్, ల్యాండ్ అండ్ సర్వే, డిఈఓ, డీఎస్ఓ, పంచాయతీ రాజ్, డిడి పశు సంవర్ధక శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు ఏర్పాటు

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఎదుట విలువైన ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు వేసి ఆక్రమించుకుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైనం, స్పందన లేని జిల్లా అధికారులు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన సంఘటనపై తహసిల్దార్ శ్రీదేవి ని సోమవారం పాత్రికేయులు జరుగుతున్న సంఘటనపై ప్రశ్నించగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 252, 253, 254 లలో సుమారు 5 ఎకరాలు భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. ఈ భూమిపై కణమనంబేడు గ్రామ దళితులు ఇంటి స్థలాల కొరకు సుమారు 39 రోజులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తహసిల్దార్ శ్రీదేవి తన రెవిన్యూ బృందంతో కనమనంబేడు గ్రామంలో ఇంటింటా సర్వే చేసి అర్హులను గుర్తించే విధంగా చర్యలు చేపట్టారు చేసిన ఇంటింటి సర్వేలో అర్హులు లేరు. ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో. ఎండల తీవ్రతను గుర్తించిన సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం స్పందించి మీకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రిలే నిరాహార దీక్షను విరమింప చేశారు. ఎమ్మెల్యే మాటలకు కట్టుబడి దళితులు నిరాహార దీక్ష ముగింపు చేశారు. రెవిన్యూ శాఖ వారు అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నివేదికల ప్రకారం అందించుటకు నిరసన చేస్తున్న నిరసనకారులకు ప్రభుత్వ నిబంధనలతో లెటర్లను పోస్ట్ ఆఫీస్ ద్వారా వారికి ఇంటింటికి అందించారు. ఉత్తరాలు అందుకున్న దళితులు ఆగ్రహించారు. దళితులు ఎమ్మెల్యే ఇచ్చిన మాటను అధికారులు ఇచ్చిన మాటకు కట్టుబడకుండా నాలుగు రోజుల క్రితం సెలవు దినమైన రోజున గుడిసెలు వేశారు. దీనిపై రెవెన్యూ అధికారులు వేసిన గుడిసెలను తొలగించాలని దళితులను కోరారు, గుడిసెలను తొలగించే ప్రసక్తే లేదని సమాధానమిచ్చారని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. కార్యాలయాలు ఎదుట విలువైన ప్రభుత్వం భూమి ఆక్రమణ గురవుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్క పంచాయితీ గ్రామానికి చెందిన వారికి మండల కేంద్రంలో ఇంటి స్థలాలు కేటాయించారు, మండల కేంద్ర బుచ్చినాయుడు పంచాయతీ ఈ.బీ సీ కాలనీ చెందిన గిరిజనులకు అర్హులైన వారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని స్థానిక సర్పంచ్ బూదూరు వెంకటమ్మ అధికారులు కోరారు.

మే 9 నుండి 11 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో మే 9 నుండి 11వ తేదీ వరకు బుగ్గోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ మహాద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణీ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజస్వామివారిని వేంచేపు చేస్తారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఉభయనాంచారులతో కలసి స్వామి వారి ఊంజలసేవ అనంతరం బుగ్గ వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు శ్రీ మహలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించనున్నారు.

ప్రాథమిక పాఠశాలల వ్యవస్థకు విఘాతం కలిగించవద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలల వ్యవస్థకు విఘాతం కలిగించవద్దని ప్రభుత్వాన్ని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు కొనసాగుతున్న చోట్ల 6, 7 తరగతులు ఉన్న పాఠశాలల్లో 5 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 6, 7, 8వ తరగతులు ఉన్న చోట 6 స్కూల్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కొనసాగించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కనీసం రెండు ఎస్జీటీ పోస్టులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. 12వ పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించి ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే ప్రకటించాలని తెలిపారు. అనంతరం తహసీల్దారు లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు వెంకటాద్రి, సుధాకర్, భువనేశ్వరి, నీరజమ్మ, జ్యోతి, లక్ష్మమ్మ, సుమలత, లక్ష్మి, గోపాల్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో నిరసన

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఏపీటీఎఫ్ సూళ్లూరుపేట శాఖ ఆధ్వర్యంలో తాలూకా కేంద్రములో ఉపాధ్యాయులందరూ పాల్గొని సూళ్లూరు పేట తడమండల శాఖల ఉపాధ్యాయులందరూ పాల్గొని తాసిల్దార్ నరసింహారావు కి మెమోరాండమ్ సమర్పించడం జరిగింది. హేతు బద్దీకరణ పేరుతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేసే సమయంలో బేసిక్ ప్రాథమిక పాఠశాలలు ను పరిరక్షించాలని, స్కూల్‌లలో స్కూల్ అసిస్టెంటు టీచర్స్ కొనసాగించాలని, అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలలో దుస్థితి గురించి వన్ వన్ సెవెన్117 జీవో వల్ల నష్టపోతున్నటువంటి పరిస్థితి వారికి వివరించడం జరిగింది. తడ మండలము లో తీరప్రాంతాల్లో ఉన్నటువంటి వేనాడు, బివి పాలెం పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలు గా కొనసాగించవలసిందిగా వారిని అభ్యర్థించినప్పుడు తప్పకుండా ఈ విషయం ఆర్డీవో మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆ పాఠశాల కు మంచి జరిగేలా చేస్తామని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్ బాషా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గోపినాథ్, తడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, రమణయ్య, సుజన్, రఘురామయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ ఏర్పాటు చేయండి మహాప్రభో

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడు పేటలో కలకత్తా - చెన్నై జాతీయ రహదారి వద్ద లోకల్ రోడ్డు నిర్మాణంలో అండర్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, ఆ రహదారిని నమ్ముకొని 10 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగుతాయని అధికారులకు తెలియజేస్తున్న విన్నమాల గ్రామస్తులు. ఈ సమస్యను పై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈజీ మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి వద్ద సోమవారం నాడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. డ్వాక్రా సంఘాలు, మహిళా సమైక్య వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించే విధంగా ఈజీ మార్ట్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ మునిచంద్రారెడ్డి, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం శ్రీ పద్మావతి సమేత

శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: నారాయణవనం శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను టీటీడీ జెఈవో వి.వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టీటీడీ పరిపాలనా భవనంలో గల జేఈవో కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ మే 11 నుండి 19వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మే 10న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు. ఆలయ నేపథ్యం: శ్రీ ఆకాశ మహారాజు నారాయణవనమును కేంద్రంగా చేసుకుని పాలించు చుండెను. వారు సంతానార్థియై పుత్రకామేష్టి యాగము చేయ సంకల్పించి, యాగ స్థలమును స్వర్ణ హలముతో దున్నుచున్న తరుణమున ఒక మందసము నందు పద్మముపై పడుకొన్న చందమున ఒక ఆడ శిశువు లభించింది. ఆ శిశువు పద్మోద్భవిగా తలచి పద్మావతి అను నామ ధేయము చేసి రాజు ఆమెకు విద్యాబుద్ధులు నేర్పి, దిన దిన ప్రవర్థమానురాలుగా చేయసాగెను. శ్రీ పద్మావతి దేవి యుక్త వయస్సు సమయములో ఒకనాడు తన చెలికత్తెలతో వన విహారము చేయు సందర్భమున వైకుంఠపతియైన శ్రీ శ్రీనివాసుడు వేట మార్గమున వచ్చుచుండగా ఆమెను చూచి, మోహించి, ఆమెని ఆకాశరాజు అనుమతితో సకల దేవతల సమక్షమున విళంబి నామ సంవత్సరం, వైశాఖ మాసం, శుక్లదశమి, శుక్రవారం వివాహం చేసుకొనెను. వారి జ్ఞాపకార్థం శ్రీ ఆకాశ మహారాజు నారాయణవనమున ఆలయ నిర్మాణం గావించి, వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం పూజా కైంకర్యాలు జరుపుటకు ఏర్పాటు చేసినారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు అర్చావతారియై, వృక్ష స్థలమున లక్ష్మీదేవి, దశావతార వడ్డాణం, వేట ఖడ్గం, దక్షిణ హస్తమున కల్యాణ కంకణధారియై, నేత్ర దర్శనముతో వేంచేసి యున్నారు. ఈ ఆలయ ఆకాశరాజు పరిపాలన అనంతరం, కార్వేటినగరం సంస్థానాధీశుల ద్వారా నిర్వహించబడి, తదనంతరం 09-04-1967 సంవత్సరం నుండి టిటిడిలోకి చేర్చబడి నిత్యోత్సవ, వారోత్సవ, పక్షోత్సవ, సంవత్సరోత్సవాలతో విలసిల్లుతున్నది.

బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల వివరాలు: ఉదయం సాయంత్రం11వ తేదీ ధ్వజారోహణం, పెద్దశేష వాహనం.12వ తేదీ చిన్నశేష వాహనం, హంస వాహనం.13వ తేదీ సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం. 14వ తేదీ కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం. 15వ తేదీ మోహినీ అవతారం, గరుడ వాహనం. 16వ తేదీ హనుమంత వాహనం, గజ వాహనం.17వ తేదీ సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం.18-05-2025 రథోత్సవం కల్యాణోత్సవం, అశ్వవాహనం. 19వ తేదీ చక్రస్నానం, ధ్వజావరోహణం. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. మే 18వ తేదీ రాత్రి 8.30 నుండి 10 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. రూ.1000 చెల్లించి గృహస్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక వడ, కుంకుమ బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 46 వినతులు

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 46 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా నలుగురు తమ సమస్యలు తెలుపగా, 42 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణలు పాల్గొని అనాథ శవాలను తరలించేందుకు వాహన ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవాని నగర్ నందు యుడిఎస్ బ్లాక్ అయి రోడ్లపై నీరు వెళుతున్నాయి పరిష్కారం చూపాలని, మాస్టర్ ప్లాన్ రోడ్లలో డివైడర్లలో ఉన్న మొక్కలకు నీరు పట్టాలని, రోడ్లకు ఉన్న బోర్డు లు సరి చేయాలని, డబుల్ డెక్కర్ బస్ వినియోగంలోకి తీసుకు రావాలని, తిమ్మినాయుడు పాలెం రోడ్డు పక్కన చిన్న షాపు ఉందని అక్కడికి చేరిన కొంతమంది అంబేద్కర్ విగ్రహం వద్ద మద్యం తాగి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ బంక్ తొలగించాలని, కారుణ్య నియామకంలో ఉద్యోగం ఇప్పించాలని, తమ ఇంటిపక్కన స్థలం కోర్టులో ఉందని అయినా గోడ నిర్మిస్తున్నారు పరిశీలించాలని, టి.కె.స్ట్రీట్ నందు చెత్త వేస్తున్నారు చర్యలు తీసుకోవాలని, కె.బి.లేఔట్ నందు నగరపాలక సంస్థ స్థలం అపరిశుభ్రమగా ఉండడంతో పాములు వస్తున్నాయి శుభ్రం చేయాలని, రాఘవేంద్ర నగర్ నందు ఇంటి పక్కన కుళ్ళిన వ్యర్థాలు వేస్తున్నారు పరిష్కరించాలని, శంకర్ కాలని లో యు డి ఎస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వితంతు పింఛను మంజూరు చేయించాలని, ఎస్. కె.ఫాస్ట్ ఫుడ్ పక్కన సందులో చెట్టు కొమ్మలు ఎక్కువగా ఉండడంతో వాహనాలు వెళ్ళేందుకు ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

షార్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవ ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో సోమవారం జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ ఆడిటోరియం లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎన్. బి. సింఘానే, డైరక్టర్, నేషనల్‌పై సర్వీస్ కాలేజ్, నాగపూర్‌ని ఆహ్వానించారు. ఏ.రాజరాజన్, డైరక్టర్ షార్ అధ్యక్షతవహించగా, ఎం. శ్రీనివాసులు రెడ్డి, కంట్రోలర్ షార్ డిప్యూటీ డైరక్టర్లు, మరియు షార్ సీనియర్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు. వేడుకలను పురస్కరిస్తు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమాన్ని పీ. వెంకటరెడ్డి, సీఎం సెట్ ఆపరేషన్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

బాలికల పిజి హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎస్సై

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని ఆర్ వి ఎస్ నగర్ నందు ఉన్నటువంటి ప్రైవేటు బాలికల పీజీ హాస్టల్లో తనిఖీలు నిర్వహించినట్లు పెనుమూరు ఎస్సై రామచంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం బాలికల పిజి హాస్టల్ నందు విద్యార్థులకు స్థితిగతులను మరియు అక్కడ ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు కౌన్సిలింగ్ అవడం జరిగిందన్నారు విద్యార్థులు హాస్టల్ నందు ఎలా ఏ విధంగా ఉండాలనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.

అనాధశవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నున్న అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆసంఘం సభ్యులు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని నుండి ఓ అతను చికిత్స నిమిత్తం ఈనెల 2వతేదీ పలమనేరు ఏరియా ఆసుపత్రికి వచ్చాడని, చికిత్స చేసుకొంటూ 4వ తేదీ మృతి చెందాడ నన్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో పలమనేరు సి.ఐ. నరసింహ రాజు సూచనల మేరకు ఆ శవానికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు. ఇందులో హెల్పింగ్ హ్యాండ్స్ నాగశివ, శక్తి, ప్రసాద్, యువరాజ్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారన్నారు.

తెలుగుదేశం మద్దతుదారులతో ఎమ్మెల్యే పాశిం, తానంకి నానాజీ

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం గ్రామంలో తెలుగుదేశం నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్షులు, శబ్దసాయిబాబా మందిరం వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు, వ్యాపారవేత్త సూరానేని రామ చంద్రరావు చిన్న కుమారుడు పుట్టినరోజు వేడుకలు సందర్భం గా బూదనం గ్రామానికి స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్, గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్య నాయకులు తానంకి నానాజీలు విచ్చేసి చిన్నారి ప్రథమ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు 2024 ఎన్నికలలో మద్దతు పలికి విజయానికి కృషి చేసిన మారెం సుబ్రమణ్యం, షేక్ అల్లా భాయ్‌లతో పాటు పలువురిని పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బూదనం గ్రామస్థులతో ముచ్చటించారు. పలువురు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు సూరానేని రామచంద్రరావు ఆతిథ్యం స్వీకరించారు. చిన్న కుమారుడిని ఆశీర్వదించారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పిద్దాం

రెండవ ఎంఈఓ ఆవల ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: జీవనోపాధి కోసం రకరకాల పనులలో ఇమిడిపోయిన బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా చూడాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో సోమవారం బడి ఈడు పిల్లలను పాఠశాల ఉపాధ్యాయ బృందాలు, ఎస్టీ కాలనీలలో, అరుంధతి వాడలో, విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు, వీరితోపాటు బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్చే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడికి వెళ్లకుండా పనిలో ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మండల విద్యాధికారి తెలిపారు. క్వారీలలో కార్మికులుగా, గొర్రెల కాపరులుగా వెళుతున్న బడి బయటి పిల్లలను గుర్తించడానికి ఇంటింటా సర్వే నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి పంపించకూడదన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను తల్లిదండ్రులు చొరవ తీసుకొని తిరిగి బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులతో పాటు ఉచితంగా ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం గుడ్లు, పండ్లు, చిక్కీలు లాంటి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు పురుషోత్తం, జ్యోతి పద్మ, సిఆర్పి ఈశ్వరమ్మ, పాల్గొనారు. అనంతరం మొదట మండల విద్యాశాఖ అధికారి కె.రవీంద్రనాథ్ గోవిందప్పనాయుడు కండ్రిగ, పూసలపల్లి, తహనగర్, గ్రామాలలో ఉపాధ్యాయులు చలముని, జలజ, పవిత్ర, స్వరూప, సి ఆర్ పి ప్రసూన, పిల్లలు గుర్తించే సర్వేలో పాల్గొన్నారు.

గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు విశిష్ట పురస్కారాలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ప్రాంతానికి చెందిన గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ కులస్థులు ముగ్గురు రాష్ట్ర సంఘం తరపున విశిష్ట పురస్కారాలు సన్మానాలు పొందారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.కుమార్ సోమవారం తెలిపారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం తిరుపతి లో ఆదివారం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గాండ్ల కులస్థులలో ఉత్తమ ఉద్యోగ, ఉపాధ్యాయ, కులవృత్తిని చేపడుతున్న వారిని గుర్తించి సన్మానం విశిష్ట పురస్కారాలు అందించామన్నారు. చిత్తూరు జిల్లా తరపున పది మంది ఉండగా పలమనేరు పట్టణం రూరల్ ప్రాంతానికి చెందిన వారున్నారన్నారు. ఇందులో నాగమణి (వైద్యవిభాగం) శ్రీధర్ బాబు (ప్రధానోపాధ్యాయులు - విద్యాశాఖ) రూరల్ మండలం మరిమాకులపల్లెకు చెందిన శరవణ కుమార్ (కులవృత్తి-గానుగ ఆడడం) ఉన్నారన్నారు. వీరికి రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జామి పద్మావతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, కోశాధికారి హేమాద్రి, ప్రోగ్రాం కన్వీనర్ గిరి శ్రీనివాస్ తదితరుల చేతులు మీదుగా విశిష్ట సేవా పురస్కారాలు పొందారన్నారు. దీంతో తోటి ఉద్యోగులు ఉపాధ్యాయులు కులవృత్తిదారులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.

పార్లమెంటు సభ్యులు ప్రసాద్ రావుకి ఘన సన్మానం

విశాలాంధ్ర-పాకాల: చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావుని పాకాల మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ సుధాకరయ్య సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల నూతనంగా పాకాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన సుధాకరయ్య టిడిపి నాయకులతో కలిసి ఎంపీని పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తనను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించడంలో సహకరించి నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలప్ప, సుమన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కోట: పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని నాయకులకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సూచించారు.కోటలోని మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి నివాసంలో సోమవారం మండల టిడిపి నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి పార్టీకి,అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే దీంతో తిరిగి తనని పార్టీలోకి తిరిగి ఆహ్వానించారు.ఇటీవల జరిగిన వివాదం టీ కప్పులో తుఫాన్ లాంటిదని ఇటువంటివన్నీ టిడిపి ప్రభుత్వం సర్దుబాటు చేసుకొంటుందని దీనిపై ఎవరికి ఆందోళన అవసరం లేదన్నారు. దీంతో పార్టీలోనే కొనసాగుతానని మద్దాలి సర్వోత్తమరెడ్డి సభాముఖంగా ప్రకటించారు. మండలంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా అసెంబ్లీఎన్నికల్లో కలిసికట్టుగా పోరాడి గెలిచిన విధంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాలు మనమే గెలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే పార్టీలోని ప్రతికార్యకర్తను కాపాడుకుంటానని తెలుగుదేశం పార్టీలో ఇకపై ఎటువంటి విభేదాలు ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి,పాదర్తి కోటారెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, తూపిలిరాధాకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, గండవరం సుష్మారెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్.కె జలీల్ భాష, ఎస్.కె నౌషాద్ బాషా.ఎంపీటీసీలు షేక్. షంషుద్దీన్, నారాయణ, తీగల సురేష్ బాబు, మధుయాదవ్. వాకా భాస్కర్ రెడ్డి,మర్రి పోలయ్య. కొనిశెట్టి రమేష్, మర్రి అనిల్, పోలమ్మ, సుహాసిని, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలకు అధిక ప్రాధాన్యత

తిరుపతి కలెక్టరేట్ కు 293 వినతులు - అర్జీలకు గడువు లోపు పరిష్కారం చూపాలి కలెక్టరేట్ ఆదేశాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారు లకు వేసవి దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధా నంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -189, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -4, సివిల్ సప్లై -4, పోలీస్ శాఖ -15, ఆర్ డబ్ల్యు ఎస్ -1, వాటర్ రిసోర్సెస్ -1, ఎస్ఎస్ఎల్ఆర్ -12, పంచాయతీ రాజ్ -20, విద్యా శాఖ -3, ఉన్నత విద్య -2, ఏపీఎస్పీడిసిఎల్ -2, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ -2, రూరల్ డెవలప్మెంట్ -5, రూరల్ పావర్టీ -5, ఎంప్లాయ్ మెంట్ ట్రెనింగ్ -1, సాంఘిక సంక్షేమ శాఖ -2, ఎస్ సి ఫైనాన్స్ కార్పోరేషన్ -4, వైద్య ఆరోగ్య శాఖ -2, నేషనల్ హై వే -2, రోడ్స్ ట్రాన్స్పోర్ట్ -1, ఆర్ అండ్ బి -2, ఎక్సైజ్ శాఖ -3, మైనార్టీ వెల్ఫేర్ -1, ట్రైబల్ వెల్ఫేర్ -3, ఫ్యామిలి వెల్ఫేర్ -2, పశు సంవర్ధక శాఖ -1, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి -1, సమగ్ర శిక్ష -1, టి.టి.డి -1, దేవాదాయ శాఖ -1 వెరసి మొత్తం 293 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ధర్మరాజ బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర- తడ : మండల పరిధిలోని వాటంబేడు గ్రామంలో గత నెల 23వ తేదీ నుండి జరుగుచున్న శ్రీ ధర్మరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి జరిగిన అగ్నిగుండం, తెప్పోత్సవాలకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో వాటంబేడు గ్రామం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాభారతంలోని కీలక ఘట్టమైన దుర్యోధన వధంతో పాటు అగ్నిగుండ ప్రవేశం ,తెప్పోత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. బ్యాండ్ వాయిద్యాలు, తప్పెట్లు,బాణాసంచా వేడుకలు, విద్యుత్ దీప కాంతులతో కాళికా శక్తి అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ దంపతులు బ్రహ్మోత్సవాలకు హాజరవ్వగా వాటంబేడు గ్రామ కార్య నిర్వాహకులు బొమ్మన పళని, బొమ్మన శ్రీధర్, ఏకాంబరం ,ధనుంజయ, గ్రామపెద్దలు ఎమ్మెల్యే దంపతులను సాలువాలతో ఘనంగా సన్మానించారు . తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి పూడి సెల్వం, మహదేవ నాయుడు, గంగాధరం శెట్టి,మాణిక్యం శెట్టి, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు. చివరి రోజు అయిన సోమవారం ధర్మరాజుల పట్టాభిషేకం, సైన సేవలతో ఈ బ్రహ్మోత్సవ తిరునాళ్ళు ముగిసాయి.

బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర- గూడూరు: చిల్లకూరు మండలం కలవకొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతాయని భక్తులందరూ పాల్గొనాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసం వద్ద కలవకొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు పోస్టర్స్ ను ఎమ్మెల్యే సునీల్ కుమార్ విడుదల చేశారు . ఫెస్టివల్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లా డుతూ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఫెస్టివల్ కమిటీని నియమించడం జరిగిందని తెలిపారు .గతంలో దేవాలయ అభివృద్ధికి సహకరించిన పెద్దలందరినీ పార్టీలకతీతంగా ఆహ్వానించి గౌరవిం చాలని కోరారు. బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో రవి కృష్ణ ,ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చిరంజీవి ,బాబి ,తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి:ఎన్ఎంయూ

విశాలాంధ్ర-గూడూరు: నేషనల్ మజ్దూర్ యూనియన్ అసో యేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరు డిపో ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మార్వో చంద్రశేఖర్ ను ఎన్ఎంయు నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ1/ 2019 సర్క్యులర్ ను విధిగా అమలు చేయాలని, అక్రమ సస్పెండ్ లను ఆపాలని, గ్యారేజీ లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ అహ్మద్, రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాసులు,డిపో సెక్రటరీ శ్రీనివాసులు,డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్,డిపో ట్రెజరర్ గౌస్, మరియు పోలయ్య,బాబు రావు,రమణయ్య, గులాం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ను కలిసిన మైనారిటీ నాయకుడు సందాని

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి అండ్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను విజయవాడలో సోమవారం ఉండవల్లిలోనే నివాసంలో చిత్తూరు పార్లమెంటు మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ సందాని చిత్తూరు జిల్లాలోనే ముస్లిం మైనారిటీల పలు సమస్యల పట్ల నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎందుకు స్పందించిన మంత్రి నారా లోకేష్ ముస్లిం మైనారిటీల కోసం ఎప్పుడూ అండగా ఉంటానని తెలపడం జరిగిందన్నారు. అదేవిధంగా కార్వేటి నగరం మండల తెలుగు యువత అధ్యక్షుడు తోటి మురళీమోహన్ మంత్రి లోకేష్ను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఏపిపిజిసెట్-2025 ఆన్లైన్ దరఖాస్తుల గడువు పెంపు

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పక్షాన ఏపిపిజిసెట్ - 2025 నిర్వహణ బాధ్యతలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది.. కాగా మార్చి 31 వ తేదీన ఏపిపిజిసెట్ - 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 2 వ తేదీన ఆన్లైన్ దరఖాస్తులు ఆరంభమైనాయి. మే నెల 5 వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఈ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే నెల 11 వ తేదీ వరకు ఉన్నత విద్యా మండలి అనుమతితో పొడిగించడం జరిగిందని, పిజిసెట్-2025 చైర్మన్ ఆచార్య అప్పారావు, కన్వీనర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు తెలియజేశారు.వి.సి.మాట్లాడుతూ తొలిసారిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఏపిపిజిసెట్-2025 నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి అప్పగించిందని, ఈ సారి ఎం.ఏ,ఎం.కామ్. ,ఎం.ఎస్సీ. వంటి పి.జి. కోర్సుల్లో విద్యార్థుల సౌలభ్యం కోసం ఆన్లైన్ అప్లికేషన్ గడువు తేదీని ఎలాంటి అపరాధ రుసుం లేకుండా 5/5/2025 నుంచి 11/5/2025 వరకు పొడిగించామని తెలిపారు. ఇప్పటి వరకు 22 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు ఈ సదవకాశం వినియోగించు కోవాలని కన్వీనర్ తెలిపారు.

వీర బ్రహేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 332 వ ఆరాధనా మహోత్సవాలను ఈ నెల 7 వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. స్వర్గీయ చిట్టేటి పండయ్య కుమారులు చిట్టేటి పెరుమాళ్ ఆయన సోదరుల పర్యవేక్షణలో ఉభయదాతల సహకారంతో ఈ మహోత్సవాలను అంగరంగ వైభవముగా జరిపించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సోమవారం కార్యనిర్వాహకాలు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో చిట్టేటి పెరుమాళ్ మాట్లాడుతూ ఉభయదాతల సహకారంతో ఘనంగా నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొనాలని ఉభయదాతలు నెలవల విజయశ్రీ దంపతుల సహకారంతో గ్రామోత్సవం కూడా అంగరంగ వైభవముగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేసారు.

నేలకూలిన వృక్షాలు, విరిగిన విద్యుత్ స్తంభాలను త్వరగా తొలగించండి: మేయర్ డాక్టర్ శిరీష

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగరంలో ఆదివారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఇంజనీరింగ్ అధికారులను, విద్యుత్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులు తో కలిసి 11,27 వ డివిజన్ పరిధిలోని చిన్న కాపు వీధి, పెద్ద కాపు వీధి, తాతనగరు లో సోమవారం ఉదయం దగ్గరుండి పర్యవేక్షించారు. నేలకూలిన భారీ వృక్షాలు , విద్యుత్ స్తంభాలు ను త్వరగా తొలగించాలని, డ్రైనేజ్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా రెండు, మూడు రోజుల్లో గాలివాన ఉన్నాయని అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మేయర్తో పాటు మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్వైజర్ సుమతి, నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, తులసి యాదవ్, భాష, కృష్ణ, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించండి

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటి సుదర్శన్ నగర్ సచివాలయంలో-8 సోమవారం ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది . ఇందులో భాగంగా 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ప్రజల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. 14వ వార్డు కాశిపేట,నరసింహారావు వీధి,అరుంధతి వాడ,ధర్మాపురంలో పర్యటించడం జరిగినది. కాశిపేట నుండి బొగ్గలమిట్ట వరకు 600 కుటుంబాలు నివసిస్తున్నారు. ఇక్కడ ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు కావలెను. ధర్మాపురం లో సుమారు 200 కుటుంబాలు వరకు నివసిస్తున్నారు, ఇక్కడ ఒక్క పారిశుద్ధ్య కార్మికుడు కావలెను. 14వ వార్డు పరిదిలో , మున్సిపల్ కోర్టు ,పెద్ద ఆసుపత్రి, మరియు పెద్ద పోస్టు ఆఫీసు, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు ఉన్నవి. ఇంత పెద్ద ప్రాంతం కు కేవలం ఇద్దరు మాత్రమే పారిశుద్ధ్య కార్మికులు కలరు. వారు ఇద్దరు మాత్రమే ఉండటం వలన ,పని చేయవలసిన ప్రాంతం ఎక్కువగా ఉండటం వలన పని భారం ఎక్కువగా ఉంది. వార్డులో గల ఇతర ప్రాంతాలను శుభ్రం చేయలేకపోతున్నారు.

మహాభారత యజ్ఞమహోత్సవం

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలంలోని బెస్తపల్లి అరుంధతి వాడలో గత నెల30వ తేదీ నుండి ఈనెల 14వ తారీకు వరకు జరుగు మహాభారత యజ్ఞంలో భాగంగా నేడు జరుగుతున్న రాత్రి నాటకంలోని సన్నివేశం శ్రీ కృష్ణ లీలలు అనగా కంసుని వద నాటకము రాత్రికి జరుగునని గ్రామంలోని గ్రామస్తులు ధర్మకర్తలు ప్రజలు తెలియజేస్తున్నారు.

వైభవంగా ధ్వజారోహణం

విశాలాంధ్ర-గంగవరం: కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో సోమవారం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారహణం నిర్వ హించారు. ఈ సందర్భంగా యాగశాల పూజలు నిర్వహించి ధ్వజపటాన్ని, చక్రత్తాల్వారిని, శ్రీదేవి భూదేవి సమేత కోనేట రాయ స్వామివారిని తిరిచి వాహనంపై కొలువు తీర్చి కీలపట్ల గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. ధ్వజారోహణం నిర్వహించే సకల దేవతలకు ఆహ్వానం పలికారు. ఖాద్రి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వైఖానస ఆగమన శాస్త్ర ప్రకారం ధ్వజారో హణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరెంటెంట్ రాజకుమార్ టెంపుల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర పాల్గొన్నారు.

జిల్లా రైతులకు డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమం

విశాలాంధ్ర- గుడిపాల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో "స్కిల్ అప్ చిత్తూరు" డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ రోజు బసవపల్లి మరియు గుడిపాల లలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందించబడింది. ముఖ్యంగా సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం, వ్యవసాయ యాప్స్ వినియోగం, డిజిటల్ పేమెంట్స్, యూట్యూబ్ ఛానల్స్ నిర్వహణ, వాతావరణ సమాచారం, మార్కెట్ ధరలపై అవగాహన కల్పించబ డింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఉమ , వ్యవసాయ అధికారి మాధవి, మండల ట్రైనర్లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను వ్యతిరేకిస్తూ ఏపిటిఎఫ్ నిరసన

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని గ్రామ రెవెన్యూ సేవకుల భవనం ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి ఏపీ టీఎఫ్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కొనసాగిస్తూ మరింత గందరగోళ పరిస్థితులను కల్పిస్తుందని ఏపీటీఎఫ్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ మోహన్ దాస్, జిల్లా నాయకులు వై సుబ్రహ్మణ్యం రాజు, గూడూరు, చిల్లకూరు ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయు లకు భోజన ప్యాకెట్లను తిరుమల శెట్టి నారాయణ పంపిణీ చేశారు . యల్లాప్రగడ సత్యనారాయణ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా దత్త పుత్రుడైన తిరుమలశెట్టి నారాయణ చేతుల మీదుగా 402 మందికి భోజన ప్యాకెట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి యల్లా ప్రగడ సత్యనారాయణ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరాశ్రయులకు భోజన ప్యాకెట్లను అందజే యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కాలేషా, తూపిలి మహేష్, గుండాల ధనుంజయ, జనార్ధన్, కిషోర్, గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతిలో ఈ నెల 8వ తేదీ జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. నగరంలోని భవాని నగర్ సర్కిల్ లో ఉన్న గీతం స్కూల్ లో 8వ తేది ఉదయం 8 గంటలకు జాబ్ మేళా ప్రారంభమౌతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీసిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు మేళాలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ , ఐటిఐ,డిప్లమా లేక ఏదైనా డిగ్రీ, పీజీలో పాస్ అయిన యువతి, యువకులు ఈ మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకోలేని వాళ్ళు ఆఫ్ లైన్ లోనూ రిజిస్టర్ చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఎస్వీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ రమణ, సురేష్,శ్రీగణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కూలీల వినతికి స్పందించిన ఎంపీ

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి రైల్వే స్టేషన్‌లో పని చేస్తున్న లైసెన్స్‌డ్ కూలీలు తాము ఎదుర్కొంటున్న సమస్య లపై సోమవారం తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తిని కలిసి వినతి పత్రం సమర్పించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ కారణంగా తాము ఉపాధిని కోల్పోతున్నామన్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ గురుమూర్తి రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. చాలామంది పోర్టర్లు నిరక్షరాస్యులు కావడంతో, ఇప్పుడు విస్తృతంగా వినియోగంలో ఉన్న ఆన్‌లైన్ పోర్టర్ బుకింగ్ సదుపాయాలు వీరికి అందుబాటులో లేవని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగ ప్రయాణికులకు వీరు అందించే సహాయ సేవలు ఇప్పటికీ అత్యవసరంగా ఉన్నాయని పేర్కొన్నారు. వీరి జీవనోపాధి పరిరక్షణ కోసం స్టేషన్ ఆధారిత ఉద్యోగాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వడం, లైసెన్స్‌డ్ పోర్టర్ సేవలను కొనసాగించడం, ఆఫ్‌లైన్ బుకింగ్ సదుపా యాలను అందుబాటులో ఉంచడం, సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే వీరి సుదీర్ఘ సేవలను పరిగణలోకి తీసుకుని జీవనోపాధి కల్పించే విధంగా న్యాయం చేయాలని ఎంపీ డా. గురుమూర్తి రైల్వే మంత్రిని కోరారు.

ప్రభుత్వ బడికి రమ్మని పిలుస్తోంది.... రండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రా.. రమ్మని ప్రభుత్వ బడి పిలుస్తోంది రండి మన ఊరు మనబడి అన్న నినాదంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాల ప్రవేశాలకు సోమవారం కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఆరవ తరగతి ప్రవేశాలకు మనబడి లో చేర్చాలని తలారి వెట్టు, కల్లివెట్టు, పంచాయతీ పరిధిలో ఉన్న ఉప గ్రామాలలోని ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు గుర్తించి ఆరో తరగతి ప్రవేశాలకు ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల లో పాసైన విద్యార్థులను చిత్రీకరించిన కరపత్రాలు ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాల సాధనకై కృషి చేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మౌలిక వసతులు గురించి కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేపట్టారు. ఆ గ్రామాల్లో ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్లి మన ఊరు మనబడి మన పాఠశాల మీ పిల్లలు చేర్పించాలంటూ అవగాహన తల్లిదండ్రులు కల్పించారు. విద్యార్థుల ఇంటి వద్దకు ఉపాధ్యాయులు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళిలు విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఉపకులపతి

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న బి.ఎల్. మూడవ సెమిస్టర్ పరీక్షల తీరును వి సి ఆచార్య అప్పారావు స్వయంగా పరిశీలించారు. అంజిమేడు లోని ఈశ్వర్ రెడ్డి లా కళాశాలలో మూడవ సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా వారు తనిఖీ చేశారు. అక్కడ ఒకరిని మాల్ ప్రాక్టీస్ కింద నమోదు చేయడాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ అనుమతించ వద్దని పరిశీలకులను ఆదేశించారు.

తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల పరిష్కార దినోత్సవం

విశాలాంధ్ర- నాయుడుపేట:-తిరుపతి జిల్లా నాయుడుపేట లోని తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల పరిష్కార దినోత్సవం సందర్భంగా అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరిస్తున్న నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర . ఈ కార్యక్రమంలో నాయుడుపేట హౌసింగ్ ఏఈ శ్రీనివా సులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆ తర్వాత తహసిల్దార్ కార్యాలయానికి ఏపీటీఎఫ్ యూనియన్ సభ్యులు తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఆయన దానికి సానుకూలంగా స్పందించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-రేణిగుంట: సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికలో రేణిగుంట మైనార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ జీకే మునీర్ ఆధ్వర్యంలో మైనార్టీ మత పెద్దలు కలిసి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. రేణిగుంట ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలలకు బదిలీ చేయకూడదని, ఉర్దూ పాఠశాలను బేసిక్ ప్రైమరీ పాఠశాల గానే కొనసాగించాలని అందుకు తగిన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రేణిగుంట పట్టణ పరిధిలో ఉన్న ముస్లిం మైనార్టీ పిల్లల చదువుల కోసం అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 26 లక్షలు నిధులు మంజూరు చేశారని, గతంలో ఈ పాఠశాలలో సుమారు 70 మంది విద్యార్థులతో ఎనిమిది తరగతులు నిర్వహిస్తున్నారని, ఇప్పుడు విద్యార్థుల సంఖ్య తగ్గడంతో వారిని తెలుగు ఆదర్శ పాఠశాలలకు బదిలీ చేస్తారని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న ఉర్దూ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇందుకు సానుకూలంగా స్పందించి డిస్ట్రిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నయాజ్ రసూల్, షేక్ కాసిం పీరా, మహమ్మద్ రహంతుల్లా, అఫ్రోజ్, షకీలా తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు: గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్ నీలకంఠ నాయుడుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అండగా నిలిచారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నీలకంఠ నాయుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,76, 396 చెక్కును సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలతతో కలిసి అందించారు.తెలుగు దేశం పార్టీకి నీలకంఠ నాయుడు అందించిన సేవలు ఎనలేనివని ఆయనకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శోభన్ బాబు, నీలకంఠ నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయండి - సర్పంచ్ వేడుకోలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ : గూడు లేని నిరుపేదలైన గిరిజనులకు న్యాయం చేయాలని బి ఎన్ కండ్రిగ గ్రామ పంచాయతీ సర్పంచ్ బూదూరు వెంకటమ్మ తహసిల్దార్ శ్రీదేవిని వేడుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ శ్రీదేవికి గ్రామ సర్పంచి బూదూరు వెంకటమ్మ గిరిజనులతో వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలోని ఈ.బీ.సీ కాలనీలో ఇంటి స్థలాల లేక ఉమ్మడి కుటుంబాల మధ్య జీవనాన్ని కొనసాగిస్తున్నాం. సాగు చేయడానికి భూమి, నివాసానికి గూడు, లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నివాసం చేయడానికి ఇంటి స్థలం మంజూరు చేయాలని, కోరారు, ఇటీవల కనమనంబేడు గ్రామానికి చెందిన దళితులు గుడిసెలు వేశారు. మేము నివాసముంటున్న గృహాల మధ్య వారు మిట్ట మధ్యాహ్నాం అర్ధరాత్రి వేళ సంచారం చేయడంతో భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. అర్ధరాత్రి వేళ మా కాలనీలో జనసంచారం ఎక్కువ కావడంతో ఇక్కడ ఏమి జరుగుతుందో తెలియక భయపడుతున్నామని వెల్లడించారు. మీరే తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని తహసిల్దారును వేడుకున్నారు. మా పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తించి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. వీరికి మద్దతుగా సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య అండగా నిలిచారు.

రైతు సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

విశాలాంధ్ర-వెంకటగిరి : రెండవ పంటకు కండలేరు నుండి 500 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ గతంలో ఎన్నడూ లేని విధంగా కండలేరు నుండి వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గలలోని 1లక్ష 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే విదంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. మా ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు నేడు తెలుగుగంగా, కూటమి నేతలతో కలిసి నీటిని విడుదల చేశాం. దీంతో తిరుపతికి కూడా త్రాగునీరు ఇవ్వటం జరుగుతుంది. అదేవిదంగా కండలేరు ఉన్న ఈ రాపూరు మండలంకు సాగునీరు అందిక పోవటం చాలా బాధాకరం.ఈ మండలంకు కండలేరు నుండి సాగునీరు అందించేందుకు రాపూరు చెరువును రిజర్యయర్ గా చేసేందుకు 574 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నాము.ఈ రిజర్వయర్ కెపాసిటీ 1.8 టీఎంసీ దీని క్రింద 30 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు.ఈ ప్రతిపాదనలులో పోకూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కూడా వచ్చేలా రెడీ చేస్తున్నాము అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నాయుడు, తెలుగుగంగ అధికారులు, మండల పార్టీ నేతలు, కూటమి నేతలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

గాంధీపురం పంచాయతీలో ...

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం ప్రారంభించారు.ముందుగా వారిద్దరికి అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పంప్ హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికులు గత వైసీపీ పాలకులు నీటి సమస్యను పట్టించుకోలేదని ఆరోపిస్తూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపై చురుగ్గా స్పందిస్తుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో తిరుపతి రూరల్ మండలం పరిధిలోని శ్రీనివాసపురం, పద్మావతిపురం,ఓటేరు, వేదాంతపురం,గాంధీపురం, అవిలాల పంచాయతీలలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రూ.20 లక్షల వ్యయంతో 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను మరమ్మతులు చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం" అని అన్నారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని,అభివృద్ధి పేరుతో నిధుల కాజేయడం జరిగిందని ఆయన విమర్శించారు.కార్యక్రమ చివర్లో ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి నీటిని కొళాయి తిప్పి మహిళలకు పంపిణీ చేశారు..కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై ఆర్టీసీ అధికారుల వేధింపుల ఫిర్యాదుపై విజిలెన్స్ బృందం విచారణ

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ అధికారుల వేధింపులకు సంబంధించి డ్రైవర్ గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు బృందం విచారణ నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గంగయ్య ఫిర్యాదుపై విజిలెన్స్ అధికారి తిమ్మారెడ్డి,సీఐ వర్మ బృందం విచారణ జరిపారు.ఏప్రిల్ 29వ తేదీ డ్రైవర్ గంగయ్య డ్యూటీ నిమిత్తం ఆర్టీసీ గ్యారేజ్‌కి చేరుకున్నారు.ఆర్టీసీ బస్సును కూడా సెక్యూరిటీ పాయింట్ వద్దకు తీసుకెళ్లి ఆపారు.అయితే మధ్యాహ్నాం వరకు కండక్టర్ రాకపోవడంతో రూట్లో వెళ్లాల్సిన ఆర్టిసి బస్సును ఉన్నపలంగా ఆర్టీసీ డిఎం వెంకటరమణ రద్దు చేశారు. అయితే మధ్యాహ్నాం నుంచి మూడు గంటలకు డ్యూటీకి వెళ్లాలని డిఎం వెంకటరమణ డ్రైవర్ గంగయ్యను ఆదేశించారు.అయితే తనకున్న అనారోగ్య దృశ్య రాత్రి డ్యూటీ కి వెళ్లలేనని చెప్పడంతో డిఎం వెంకటరమణ డ్రైవరు గంగయ్యను దుర్భాషలాడారు.నోటికి వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడారు.దీంతో డ్రైవర్ గంగయ్య సెక్యూరిటీ పాయింట్ వద్దకు చేరుకున్నారు.ఇక్కడ కూడా సెక్యూరిటీ అధికారి పలని జోక్యం చేసుకొని రాత్రి డ్యూటీ కి వెళ్లాల్సిందేనని డ్రైవర్ గంగయ్యను దుర్భాషల ఆడడంతో మానసికంగా ఆవేదన చెంది హైబీపీ కారణంగా కింద పడిపోయి గిలగిల తనుకున్నారు.ఈ నేపథ్యంలో తోటి కార్మికులు డ్రైవర్ గంగయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స తీసుకొని ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డారు.ఈ క్రమంలో తనపై జరిగిన వేధింపులు సంబంధించి డ్రైవర్ గంగయ్య విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు రంగంలో దిగి విచారణ చేశారు. తొలత బాధితుడు డ్రైవర్ గంగయ్యను విచారించి స్టేట్మెంట్ నమోదు చేశారు.ఇదే తరహాలో ఆర్టీసీ డిఎం వెంకటరమణను కూడా విచారించినట్లు తెలిసింది.అయితే డ్రైవరు గంగయ్య వేధింపులు సంబంధించి విజిలెన్స్ విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశాలు ఉన్నాయి.

విద్యాసంస్థల పేరుతో పుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు

వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడి పుస్తకాల వ్యాపారం అరికట్టాలని సోమవారం తిరుపతిలో విద్యార్థి విభాగం కార్యాలయంలో డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్లో చేసుకుంటే మరొక ఫీజు అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా విద్యార్థులలో బేధాలు ఉండే విధంగా చదువుకున్న వాడికి ఒక గ్రూపు తక్కువ చదువుకున్న వారికి ఒక గ్రూపు అంటూ టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఒలంపియాడ్ ఇలా రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసి ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు రూపాన వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.ఒకటవ తరగతికి 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంవత్సర పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ నిబంధన తుంగలో తొక్కుతూ పుస్తకాలు 9000 నుంచి 15వేల రూపాయల వరకు ఒక తరగతికి విక్రయిస్తున్నారని మండిపడ్డారు. క్రీడా మైదానం లేకుండా సరైన వసతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తూ కేవలం ఫీజులు వసూలు చేయడమే ధ్యేయంగా చేస్తున్నారని మండిపడ్డారు.డీఈవో స్పందించి కరువు జిల్లా విద్యార్థుల తల్లిదండ్రుల కష్టాలు తీర్చేందుకు ఒక విద్యాశాఖ అధికారిని కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టేందుకు నియమించి పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలన్నారు.

ప్రయాణికులే టికెట్ తీసుకునే బాధ్యతను అమలు చేయాలి

సత్యవేడు ఆర్టీసీ ఎన్ఎంయు డిపో సెక్రటరీ వి.బాబు

విశాలాంధ్ర-సత్యవేడు:ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులే టికెట్ తీసుకుని బాధ్యతను చట్ట పరంగా అమలు చేయాలని సత్యవేడు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రటరీ వి.బాబు కోరారు.ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధన కోసం అసోసియేషన్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎన్ఎంయు డిపో సెక్రటరీ బాబు మాట్లాడుతూ అనారోగ్య కారణాలవల్ల విధులకు హాజరుకాని సందర్భాల్లో కేంద్ర కార్యాలయం జారీ చేసిన సర్క్యులర్ ను డిపోలో అమలు చేయాలన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రత్యేక పరిస్థితులలో వారికి అవసరమైన సెలవులు మంజూరు చేయాల్సి ఉందన్నారు.సంస్థలో రిటైర్ అయిన ఉద్యోగులకు కనీస పింఛను లేని పరిస్థితుల్లో వారికి ఆరోగ్యశ్రీ,వృద్ధాప్య పించను అమలు చేయాలన్నారు.వివిధ కేటగిరీల్లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అలాగే సంస్థ నందు వివిధ కేటగిరీల్లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు.ఈ మేరకు వినతి పత్రాన్ని ఎన్ఎంయు నాయకులు పలువురు స్థానిక డిప్యూటీ తహసిల్దార్ త్యాగరాజుకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు డిపో అధ్యక్షులు పార్థసారథి,గ్యారేజ్ అధ్యక్షులు కుప్పయ్య,గ్యారేజ్ కార్యదర్శి ఎస్ శేఖర్,సిసిఎస్ డెలిగేట్ సురేష్, జాయింట్ సెక్రటరీ ఎంఆర్ రవి,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయ స్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూథి వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అ్యధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ రెండు రోజుల పర్యటన

7, 8 న తిరుపతి జిల్లా మంత్రి పర్యటన

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఈ నెల 7, 8 తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ, ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ 2 రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల మే 7,8 తేదీలలో తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం ముంబై విమానాశ్రయం నుండి బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని 3.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన సాయంత్రం 5.10 గంటలకు వివిఎమ్ కె కళ్యాణ మండపం, సత్యవేడుకు చేరుకొని 5.30 గంటల నుండి రాత్రి 8.00 గంటలకు వరకు అక్కడ స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని, 8వ తేది ఉదయం 10.30 గంటలకు వి ఎమ్ కె కళ్యాణమండపం, సత్యవేడు నుండి బయలుదేరి ఉదయం 10.50 గంటలకు శ్రీసిటీ చేరుకొని 11.00 నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు ఎల్ జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ భూమి పూజ శంఖు స్థాపన కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం శ్రీసిటీ నుండి రోడ్డు మార్గం ద్వారా రేణిగుంట విమానాశ్రయం 2.30 కి మంత్రి చేరుకొని 2.40 గంటలకు విమానంలో హైదరాబాద్ కు వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల విజయవంతానికి ఏఐటియుసి ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు తిరుపతిలో ఈనెల 15 నుండి 18వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మహాసభల విజయవంతం కోసం ఏఐటియుసి అనుబంధ సంఘం లైన హమాలీ వర్కర్స్ యూనియన్ నుండి 40 వేల రూపాయలు. వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ నుండి 30 వేల రూపాయలు. గుజిరి సంఘం నుండి 25 వేల రూపాయలు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నుండి పదివేల రూపాయలు. మొత్తం 1, లక్ష ఐదువేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ చేతులమీదుగా అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ యువజన సంఘం జాతీయ మహాసభల విజయవంతంకు కార్మిక సంఘం తోడ్పాటు అందివ్వడం మంచి పరిణామమని ఒక ప్రజా సంఘానికి మరో ప్రజా సంఘం అండగా నిలబడటం సిపిఐ పార్టీలోనే సాధ్యమని అలాగే పోరాటాలలో కూడా కలిసి ఐక్య కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారుతిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలకు అన్ని ప్రజాసంఘాల సహాయ సహకారాలతో విజయవంతంకు కృషి చేస్తామని అందుకు అన్ని ప్రజాసంఘాలు సహాయ సహకారాలు అందివ్వాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి.. శివారెడ్డి.. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం.. కత్తి రవి.. ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి. హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ గుజిరి వ్యాపార సంఘం నగర కార్యదర్శి అల్లా బకష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్టా మహేంద్ర సూళ్లూరుపేట ఏఐటియూసీ కార్యదర్శి నాగేంద్ర. రామకృష్ణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో

కీలపట్ల శ్రీ కోనేటిరాయ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: చిత్తూరు జిల్లా గంగవరం మండలంలోని కీలపట్ల శ్రీ కోనేటిరాయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ధ్వజారోహణం తో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మధ్యాహ్నం 12.05 నుండి 12.20 గంటల మధ్య కర్కాటక లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో భాగంగా సకల దేవత లను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. అంతకుముందు గ్రామ పొలిమేరలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీ కోనేటిరాయ స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో పి.వరలక్ష్మీ, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఎన్. గజేంద్ర ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతిరోజూ రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి. 05వ తేది సాయంత్రం పెద్ద శేష వాహనం 06వ తేది ఉదయం చిన్న శేషవాహనంసాయంత్రం హంస వాహనం 07వ తేది ఉదయం సింహ వాహనంసాయంత్రం ముత్యపుపందిరి వాహనం 08వ తేది ఉదయం కల్పవృక్ష వాహనం సాయంత్రం సర్వభూపాల వాహనం 09వ తేది ఉదయం మోహినీ ఉత్సవం సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవం, గరుడ వాహనం 10వ తేది ఉదయం హనుమంత వాహనంసాయంత్రం వసంతోత్సవం, గజ వాహనం 11వ తేది ఉదయం సూర్యప్రభ వాహనం సాయంత్రం చంద్రప్రభ వాహనం 12వ తేది ఉదయం రథోత్సవం సాయంత్రం అశ్వవాహనం 13వ తేది ఉదయం చక్రస్నానం సాయంత్రం ధ్వజావరోహణం ఉత్సవాల్లో భాగంగా మే 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.500 చెల్లించి ఇద్దరు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. మే 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భక్తులకు ఇబ్బందులూ లేకుండా జాతర ఏర్పాట్లు

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గంగ జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర కు జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం ఉదయం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఆలయంలో అమ్మవారి దర్శనానికి భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లు, ఇందిరామైదానం, క్యూ లైన్లు, పొంగళ్ళు కొరకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అన్నారు. దర్శనానికి అనుమతించే ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి లు వెళ్ళే క్యూ లైన్లను పక్కాగా చేయాలని అన్నారు. దర్శనానంతరం భక్తులు వెలుపలికి వెళ్ళే ర్యాంప్, క్యూ లైన్లను ఆర్ అండ్ బి అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసే మార్గం ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ భక్తుల మధ్య తోపులాట జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయంలోనూ, పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. తుడా కార్యాలయంలో విఐపి ల వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిగిలిన వాహనాలు లోనికి రాకుండా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలకు అనువుగా ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. ఆలయం కు వెళ్ళే మార్గంలో ఉన్న దుకాణదారులు రోడ్లపైకి రాకుండా మార్కింగ్ చేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పొంగళ్ళు పెట్టే మార్కెట్ లో తగు ఏర్పాటు చేసి, నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు సాయంత్రం లోపు పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పీ రవి మనోహరా చారి, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, డి ఎస్పీ లు రామకృష్ణాచారి, భక్తవత్సలం, తుడా ఈ.ఈ.రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆలయ ఈ ఓ జయకుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్ యాదవ్, టిటిడి, తుడా, నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుండి తిరుమలలో శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు

ఏర్పాట్లు పూర్తిచేసిన టిటిడి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు మే 6 నుండి 8వ తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరుగనున్నాయి. టిటిడి గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో పరిణయోత్సవ మండపాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడురోజులపాటు జరుగనున్న ఈ వేడుకలో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనం, రెండవరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్కఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఆర్జిత సేవలు రద్దు : శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 6 నుండి 8వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. పౌరాణిక ప్రాశస్త్యం : పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది. ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో శ్రీ పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.